# ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేక మీడియాపై దాడులు చెయ్యటం సిగ్గుమాలిన చర్య:



సిటీఫోకస్ ప్రతినిధి: స్థానిక మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యాలయంలో సమతా సైనిక్ దళ్ ఉమ్మడిగా పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాజ్యాంగంలో 4వ మూల స్తంభం అయిన మీడియా (ఆంధ్రజ్యోతి ఈనాడు) కార్యాలయాలు మరియు విలేకరులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ మాట్లాడుతూ దళితులు, ముస్లిం మైనారిటీలపై జరిగిన దాడులకు చూపిస్తూ, రాష్ట్రంలో ప్రభుత్వ అరాచక పాలనకు వ్యతిరేకంగా సమాజంలో పలు ప్రశ్నలను లేవదీస్తున్న మీడియాపై మీడియా కార్యాలయాలపై దాడులు చెయ్యటం సిగ్గుమాలిన చర్య అని రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి ఇది నిదర్శనం అని దుయ్యపడ్డరు. ఎన్నికల ముందు మీడియాపైనే ఇటువంటి అరాచకాలు జరిగితే ఫ్రీ ఫెయిర్ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సమతా సైనికులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు గారు మాట్లాడుతూ ఇంత దారుణమైన పరిస్థితిలో ఈ రాష్ట్రంలో ఉంటే సిగ్గు శరం లేకుండా మాజీ మంత్రి కొడాలి నాని మరియు వైసీపీ నాయకులు దీన్ని సమర్థించడం అత్యంత దారుణమైన పరిస్థితి. ఇలాంటి ప్రభుత్వాలను ఇటువంటి పార్టీని ఇటువంటి మూర?త్వపు పాలనను సాగనంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మీడియా సమావేశంలో సతా సైనిక్ దళ్ నాయకులు గొల్ల వరప్రసాద్, ఏర్రం సుధీర్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.